# Visit of External Affairs Minister to Slovenia, Croatia and Denmark (September 02-05, 2021)

September 01, 2021

# విదేశీ వ్యవహారాల మంత్రి స్లొవేనియా, క్రొయేషియా మరియు డెన్మార్క్ పర్యటన (సెప్టెంబర్ 02-05, 2021)

సెప్టెంబర్ 01, 2021

విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్ 2021 సెప్టెంబర్ 2-5 తేదీల్లో స్లొవేనియా, క్రొయేషియా మరియు డెన్మార్క్‌లలో అధికారిక పర్యటన జరపనున్నారు.

సెప్టెంబర్ 2-3 తేదీల్లో ఈఏఎం స్లొవేనియాలో ఉంటారు. యూరోపియన్ యూనియన్ (ఈయూ) కౌన్సిల్‌కు ప్రస్తుతం స్లొవేనియా అధ్యక్షత వహిస్తోంది, అలాగే 2021 సెప్టెంబర్ 3న జరగనున్న ఈయూ సభ్య దేశాల విదేశీ వ్యవహారాల మంత్రుల అనధికారిక సమావేశంలో పాల్గొనాల్సిందిగా ఈఏఎంను ఆహ్వానించింది. స్లొవేనియా నాయకత్వాన్ని కలవడంతో పాటు, స్లొవేనియా విదేశాంగ మంత్రి గౌరవనీయ డా. అంజే లోగర్‌తో ఈఏఎం ద్వైపాక్షిక సమావేశాన్ని కూడా నిర్వహిస్తారు.

స్లొవేనియాలో నిర్వహిస్తున్న బ్లెడ్ స్ట్రాటజిక్ ఫోరమ్ (బీఎస్ఎఫ్)కు కూడా ఈఏఎం హాజరవుతారు, అలాగే "ఇండో-పసిఫిక్ ప్రాంతంలో నియమాల ఆధారిత క్రమం కోసం భాగస్వామ్యం" అనే అంశంపై నిర్వహించే ప్యానల్ చర్చలో కూడా పాల్గొంటారు. పరస్పర ప్రయోజనం కలిగిన అంశాలపై ఈయూ సహచరులతో కూడా ఆయన చర్చలు జరుపుతారు.

సెప్టెంబర్ 3న క్రొయేషియా పర్యటన సందర్భంగా, విదేశాంగ మంత్రి గౌరవనీయ గోర్డన్ గ్రలిక్ ర్యాడ్‌మన్‌తో ఈఏఎం ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు, అలాగే క్రొయేషియా నాయకత్వాన్ని కలుసుకుంటారు.

సెప్టెంబర్ 4-5 తేదీల్లో తన డెన్మార్క్ పర్యటన సందర్భంగా, 4వ విడత ఇండో-డ్యానిష్ జాయింట్ కమిషన్ సమావేశానికి (జేసీఎం) విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ జెప్పె కోఫాడ్‌తో కలిసి ఈఏఎం సహాధ్యక్షత వహిస్తారు. 2020 సెప్టెంబర్‌లో జరిగిన వర్చువల్ సదస్సు సందర్భంగా ఏర్పాటు చేయబడిన పర్యావరణానుకూల వ్యూహాత్మక భాగస్వామ్యం పరిధిలో, మన ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన సమగ్ర సమీక్షను జేసీఎం చేపట్టనుంది. డ్యానిష్ ప్రముఖులను కూడా ఈఏఎం కలుసుకుంటారు.

ఈ మూడు సెంట్రల్ యూరోపియన్ దేశాలతో మన ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించేందుకు, అలాగే ఈయూతో మనకు ఉన్న బహుముఖ సంబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి ఈఏఎం జరపనున్న ఈ పర్యటన ఒక సదావకాశాన్ని అందించనుంది.

**న్యూఢిల్లీ**
**సెప్టెంబర్ 01, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.